# BLUE PRINT FOR MODEL PAPER

**Subject :** TELUGU (Paper - I & II) **Max. Marks:** 100 **Time :** 3 hrs.15min
(First Language)

### I . విద్యా ప్రమాణాలు - భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | విద్యా ప్రమాణాలు | పేపర్ - I | పేపర్ - II | మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 16 | 16 | 32 | 32% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 16 | 20 | 36 | 36% |
| 3. | భాషాంశాలు | 18 | 14 | 32 | 32% |
| | **మొత్తం** | **50** | **50** | **100** | **100%** |

### II . పాఠ్యభారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | పాఠ్యాంశాలు / విషయం | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 20 | 20% |
| 2. | గద్యం (అపరిచిత గద్యం తో కలిపి) | 20 | 20% |
| 3. | ఉపవాచకం | 20 | 20% |
| 4. | పద్యం / గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న | 08 | 8% |
| 5. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

### III . ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్రమసంఖ్య | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 7 | 8 | 56 | 56% |
| 2. | లఘు ప్రశ్నలు | 3 | 4 | 12 | 12% |
| 3. | అతిలఘు ప్రశ్నలు | 9 | 2 | 18 | 18% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 14 | 1 | 14 | 14% |
| | **మొత్తం** | **33** | | **100** | **100%** |

## IV . 10వ తరగతి - ప్రథమభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం)

| క్రమసంఖ్య | పాఠ్యాంశాలు | అవగాహన-ప్రతిస్పందన 32 మార్కులు | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత 36 మార్కులు | | | భాషాంశాలు 32 మార్కులు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | లఘు | అతిలఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్య |
| 1. | పద్యం | $(8)^2$ | | | | $(4)^1$ | | | | | $(8)^2$ | $(4)^1$ | | |
| 2. | గద్యం | $(8)^1$ | | | $(8)^1$ | $(4)^1$ | | | | | $(8)^2$ | $(4)^1$ | | |
| 3. | ఉపవాచకం | $(8)^1$ | | | $(8)^1$ | $(4)^1$ | | | | | $(8)^2$ | $(4)^1$ | | |
| 4. | పద్యం/గద్యంనుండి సృజనాత్మక ప్రశ్న | | | | $(8)^1$ | | | | | | $(8)^1$ | | | |
| 5. | భాషాంశాలు | | | | | | | | $(2)^9$ | $(1)^{14}$ | | | $(2)^9$ | $(1)^{14}$ |
| | | **32** | | | **24** | **12** | | | **18** | **14** | **56** | **12** | **18** | **14** |

★ బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తుంది.

## V . ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ప్రథమభాష

| క్రమసంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| I | అవగాహన – ప్రతిస్పందన | 1. | ప్రతిపదార్థం | 8 | వ్యాసరూప | ముఖ్యమైన కంఠస్థ పద్యాలు |
| | | 2. | పద్యపూరణతోభావం | 8 | వ్యాసరూప | ముఖ్యమైన కంఠస్థ పద్యాలు |
| | | 3. | సంఘటనక్రమం | 8 | వ్యాసరూప | బాల అయోధ్యకాండలలో ఒకదానినుండి ఇవ్వాలి |
| | | 4. | అపరిచితగద్యం | 8 | వ్యాసరూప | ఏదేని అపరిచిత గద్యం/వ్యవహార రూపం ఇవ్వాలి. |
| | | | | **32 మార్కులు** | | |
| II | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 5. | కవిపరిచయం | 4 | లఘుప్రశ్న | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 6. | ప్రక్రియ | 4 | లఘుప్రశ్న | గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 7. | పాత్రస్వభావం | 4 | లఘుప్రశ్న | ఉపవాచకం లోని పాత్ర స్వభావం ఇవ్వాలి. |
| | | 8. | విషయాత్మకం | 8 | వ్యాసప్రశ్న | గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 9. | విషయాత్మకం | 8 | వ్యాసప్రశ్న | ఉపవాచకం లోని ప్రశ్న ఇవ్వాలి (సంఘటన క్రమం ఇచ్చిన కాండ నుండి ఇవ్వరాదు) |
| | | 10. | సృజనాత్మకం | 8 | వ్యాసప్రశ్న | పద్య, గద్య భాగాలలోనివి. (లేఖ, కరపత్రం, సంభాషణ, ప్రశ్నావళి మొదలగునవి) |
| | | | | **36 మార్కులు** | | |

| క్రమసంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| III | భాషాంశాలు | 11. | అలంకారం గుర్తించడం | 2 | అతిలఘు | 10పాఠాలలోని ముఖ్య అలంకారాలు |
| | | 12. | పద్య పాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి పద్యంపేరు రాయటం | 2 | అతిలఘు | ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూలం. |
| | | 13 నుండి 16 వరకు | అర్థం, పర్యాయ పదాలు, ప్రకృతి వికృతులు | 4(4×2) | అతిలఘు | పాఠ్యాంశాల చివర, పాఠ్యపుస్తకం చివర ఉన్న అంశాల నుండి ఇవ్వాలి. |
| | | 17 నుండి 22 వరకు | సంధులు, సమాసాలు | 6(6×1) | లక్ష్యాత్మక | పాఠ్యాంశాల చివర, పాఠ్యపుస్తకం చివర ఉన్న అంశాల నుండి ఇవ్వాలి. |
| | | 23 | జాతీయం గుర్తించుట | 2 | అతిలఘు | పాఠ్యపుస్తకం, ఉపవాచకం లోని జాతీయాలు ఇవ్వాలి. |
| | | 24 | వాక్యప్రయోగం | 2 | అతిలఘు | |
| | | 25 | జాతీయానికి అర్థం రాయుట | 2 | అతిలఘు | |
| | | 26 నుండి 33 వరకు | ఆధునిక వచనంలోకి మార్చుట, వ్యతిరేకార్థకవాక్యం, వ్యతిరేకక్రియ, కర్తరి, కర్మణి వాక్యాలు, వాక్యాలు- భేదాలు | 8(8×1) | లక్ష్యాత్మక | పాఠ్యపుస్తక అభ్యాసాలను ఆధారం చేసుకొని ఇవ్వాలి.<br><br>ప్రశ్నార్థక, ఆశ్చర్యార్థక, సామర్థ్యార్థక, ప్రార్థనార్థక, సందేహార్థక, అనుమత్యర్థకం మొదలగునవి. |
| | | | | **32 మార్కులు** | | |

# MODEL PAPER FOR
# SSC PUBLIC EXAMINATIONS - 2022

## తెలుగు : PAPER - I&II

(First Language)

| Class : X | గరిష్ఠ మార్కులు : 100 | సమయం : 3 గం॥ 15 ని॥లు |
|---|---|---|

**సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని॥లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధానపత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

## విభాగము – I (32 మార్కులు)

**I. అవగాహన – ప్రతిస్పందన (32 మార్కులు):**

**1. కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 × 8 = 8 మా॥**

శివరాజంతట మేల్మొసుంగుఁ దెరలో – స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవసౌదామినిఁ బోలు నా యవనకాంతా రత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవభూజంగమ పుణ్య దేవతలు ; మాతా ! తప్పు సైరింపుమీ!"

**(లేదా)**

నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోఁబడి మణిత్వము గాంచు సమంచితప్రభన్
బౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్

**2. కింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 8 = 8 మా॥**

తన చూపంబుధి మీదఁ ..........................................
......................................................................
......................................................................
..................................................... లంఘించుచోన్.

**(లేదా)**

వేద పురాణశాస్త్ర ..................................................
......................................................................
......................................................................
...................................................... ఘల్లుఘల్లనన్.

**3. రామాయణంలోని ఒక కాండం నుండి ఇచ్చిన కింది సంఘటనలను వరుస క్రమంలో రాయండి.** **8 మా॥**

అ) దుష్టురాలైన తాటకను వధించమని రాముడితో అన్నాడు విశ్వామిత్రుడు.
ఆ) బ్రహ్మ ఆదేశానుసారం రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు వాల్మీకి.
ఇ) స్నానానికి నదిలో దిగిన వాల్మీకి చుట్టూ ఉన్న ప్రకృతి అందాలకు పరవశిస్తున్నాడు.
ఈ) విశ్వామిత్ర మహర్షి అనుమతితో ధనుస్సు మధ్య భాగాన్ని అవలీలగా పట్టుకున్నాడు రాముడు.

**4. కింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా॥**

తెలుగు భాషామతల్లికి సొబగులనద్దిన విలువైన సొమ్ములు జాతీయాలు, సామెతలు. ఇవి తెలుగు పలుకులలోని తియ్యదనాన్ని చవి చూపుతాయి. తమ రోజువారీ పనులలో, వ్యవహారాలలో ఏదో ఒక సామెతను వాడని తెలుగువారుండరు. సందర్భానికి తగినట్లు సామెతలను, జాతీయాలను వాడటం తెలుగు భాషాభిమానులకు కొట్టిన పిండి. ఒక పదం సాధారణ అర్థంలోగాక ప్రత్యేకార్థంలో స్థిరపడితే అది జాతీయం. ఒక అంశాన్ని వేరొక దానితో పోల్చి చెప్పుటయే సామెత. "సామ్యత" నుండి ఏర్పడినదే సామెత. జాతీయాలన్నీ పదాలుగా, సామెతలన్నీ వాక్యాలుగా ఉండటం పరిపాటి. కోపాన్ని వ్యక్తం చేయటానికి "కారాలు మిరియాలు నూరడం, కన్నెర్ర జేయడం" లాంటి వాటిని, అసూయను వెల్లడించడానికి "కన్నులు కుట్టుట, కళ్ళలో నిప్పులు పోసుకొనుట" లాంటి వాటినీ వాడుతాం. ఈ అమూల్య భాషా సంపదను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం.

**ప్రశ్నలు :**

(అ) తెలుగు పలుకులలోని తియ్యదనాన్ని వేటి ద్వారా తెలుసుకోగలం ?

(ఆ) కోపాన్ని తెలియజేయడానికి వాడే జాతీయాలలో ఒకదాన్ని రాయండి.

(ఇ) సామెత అనగా నేమి ?

(ఈ) పై గద్యము ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## విభాగము – II (36 మార్కులు)

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (36 మార్కులు) :**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3 × 4 = 12 మా॥**

5. "విద్వాన్ విశ్వం" గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.
6. "పీఠిక" ప్రక్రియను గురించి వివరించండి.
7. "మంథర" పాత్ర స్వభావం రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.** **3 × 8 = 24 మా॥**

8. "గోరంత దీపాలు" కథానికలోని వృద్ధుడు, ప్రయోజకుడైన యువకుని మధ్య ఉన్న సంబంధాన్ని, అనురాగాన్ని సొంత మాటల్లో వివరించండి.

**(లేదా)**

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" – దీనిని సమర్థించండి.

9. శ్రీరామ సుగ్రీవులకు మైత్రి ఎలా ఏర్పడింది ?

**(లేదా)**

రామాయణం యొక్క గొప్పతనాన్ని గురించి రాయండి.

10. మీ పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ స్త్రీవాద రచయిత్రిని ప్రశ్నించేందుకు "ప్రశ్నల జాబితా" రాయండి.

**(లేదా)**

చూడాకర్ణునికి, వీణాకర్ణునికి మధ్య జరిగిన మాటలను సంభాషణ రూపంలో రాయండి.

## విభాగము - III (32 మార్కులు)

**III. భాషాంశాలు (32 మార్కులు) :**

11. "శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది"–ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి. **1 × 2 = 2 మా॥**

12. కింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏ పద్యపాదమో రాయండి. **1 × 2 = 2 మా॥**

    చిక్కని పాలపై మిసిమిఁ జెందిన మీఁగడ పంచదారతో

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 4 × 2 = 8 మా॥**

13. (అ) నిద్ర తక్కువైతే రుగ్మతల పాలౌతాము. *(గీత గీసిన పదానికి అర్థం రాయండి.)*

    (ఆ) తాల్మి గలవారే కష్టాలను ఎదుర్కొనగలరు. సరియైన అర్థాన్ని గుర్తించి విడిగా రాయండి. } **2 మా॥**

    (అ) ఓర్పు (ఆ) భయం (ఇ) సిగ్గు (ఈ) సోమరితనం

14. (అ) అనృతములాడుట మంచిది కాదు. *(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.)*

    (ఆ) మిన్ను విరిగి మీద పడినా చలించనివాడే ధైర్యశాలి. } **2 మా॥**

    *(గీత గీసిన పదానికి సరియైన పర్యాయ పదాలు గుర్తించి విడిగా రాయండి.)*

    (అ) చెట్టు, వృక్షము (ఆ) మేఘము, మబ్బు (ఇ) ఆకాశము, నింగి (ఈ) పిడుగు, అశని

15. (అ) పెద్దల పట్ల గారవం చూపుట బుద్ధి మంతుల లక్షణం. *(గీత గీసిన పదానికి "ప్రకృతి" రాయండి.)*

    (ఆ) ముజ్జగములలో పూజనీయుడు ఒజ్జయే కదా! } **2 మా॥**

    *(గీత గీసిన పదానికి "ప్రకృతి" గుర్తించి విడిగా రాయండి.)*

    (అ) ఉపాధ్యాయుడు (ఆ) నేత (ఇ) దొంగ (ఈ) దొర

16. (అ) ఆహారం పరిశుభ్రంగా, బలం కలిగించేలా ఉంటే ఆరోగ్యం బాగుంటుంది.

    *(గీత గీసిన పదానికి "వికృతి" రాయండి.)*

    (ఆ) పుస్తకములు ఆలోచనలకు అక్షర రూపాలు. } **2 మా॥**

    *(గీత గీసిన పదానికి సరైన వికృతి పదాన్ని గుర్తించి విడిగా రాయండి.)*

    (అ) వస్తువు (ఆ) మస్తకము (ఇ) పొత్తము (ఈ) పొత్తు

**కింది వాటికి సూచించిన విధంగా జవాబులు రాయండి. 6 × 1 = 6 మా॥**

17. యుద్ధ మదోన్మాదమును విడిచిపెట్టి శాంతి కాముకతతో మెలగడం వలన ప్రపంచశాంతి నెలకొంటుంది.

    *(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.)* **1 మా॥**

18. "పగలు + పగలు" – సంధి పదాలను కలిపి రాయండి. **1 మా॥**

19. ముత్యపుచిప్పలో పడిన నీటి బిందువు ముత్యమవుతుంది.

    *(గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించి విడిగా రాయండి.)* **1 మా॥**

    (అ) టుగాగమసంధి (ఆ) పుంప్వాదేశసంధి (ఇ) త్రికసంధి (ఈ) గసడదవాదేశసంధి

20. <u>చంపకవతి పట్టణమున</u> చాలా మంది సన్యాసులు నివసించేవారు.

(*గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.*) **1 మా॥**

21. హనుమంతుడు త్రికూట <u>కూటాగ్రము</u> పై నిలిచాడు.

(*గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.*) **1 మా॥**

22. కింది పదాలలో ద్విగు సమాస పదాన్ని గుర్తించి విడిగా రాయండి. **1 మా॥**

(అ) ప్రముఖదినం (ఆ) అసాధారణం (ఇ) నాలుగు గీతలు (ఈ) మానవ చరిత్ర

**కింది జాతీయాలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 3 × 2 = 6 మా॥**

23. వలస కూలీలు పనులు దొరకక బాధపడుతూ కడుపులు మాడ్చుకొంటున్నారు.

(*ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయండి.*) **2 మా॥**

24. "భగీరథ ప్రయత్నం" – ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యం రాయండి. **2 మా॥**

25. "చెవినిల్లు కట్టుకొని పోరుట" అనే జాతీయాన్ని ఏ సందర్భంలో/అర్థంలో ఉపయోగిస్తారో రాయండి. **2 మా॥**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 8 × 1 = 8 మా॥**

26. "వివేక హీనుడయిన ప్రభువును సేవించుట కంటె వనవాసముత్తమము"

– *ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించి విడిగా రాయండి.* **1 మా॥**

(అ) తెలివితక్కువ వాడైన రాజును సేవించడం కన్నా వనవాసముత్తమం.

(ఆ) తెలివి తక్కువ వాడయిన ప్రభువును సేవించడం కంటే వనమునందు వాసముత్తమం.

(ఇ) తెలివి తక్కువ వాడైన రాజును సేవించడం కన్నా అడవులలో నివసించడముత్తమం.

(ఈ)తెలివి తక్కువ వాడైన రాజును సేవించడం కన్నా అడవులలో నివసించడం మంచిది.

27. పిల్లపక్షిని ఈ ప్రపంచంలోకి ఎప్పుడు తీసుకురావాలో తండ్రి పక్షికి తెలుసు.

(*ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.*) **1 మా॥**

28. కింది పదాలలో వ్యతిరేకార్థాన్నిచ్చే క్రియను గుర్తించి రాయండి. **1 మా॥**

(అ) లభించి (ఆ) లభించక (ఇ) లభిస్తే (ఈ) లభించిన

29. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలిని రచించారు.

(*ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.*) **1 మా॥**

30. ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు.

(*ఈ వాక్యం కర్మణి వాక్యంగా మార్చినపుడు ఇలా ఉంటుంది.*)

(అ) జాతీయ జెండా ప్రధానోపాధ్యాయులచేత ...............................

(*ఖాళీని పూరించి వాక్యం విడిగా రాయండి*) **1 మా॥**

31. వారందరికీ ఏమైంది ? ( *ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.*) **1 మా॥**

32. ఆహా! ఈ దృశ్యమెంత బాగున్నదీ! (*ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.*) **1 మా॥**

33. కీర్తన అన్నమాచార్య సంకీర్తనలు బాగా పాడగలదు. (*ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.*) **1 మా॥**

(అ) అనుమత్యర్థకం (ఆ) ఆశీరర్థకం (ఇ) సామర్థ్యార్థకం (ఈ) ప్రార్థనార్థకం

★★★